# ప్రధాన రోడ్లలో ఎవెన్యూ ప్లాంటేషన్ గొప్పగా జరగాలి

- ఇరిగేషన్ కాలువలపైన ఖాళీ స్థలాల్లో ఈత, తాటి వంటి మొక్కలు విస్తృతంగా నాటాలి
- జిల్లాలో 21 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు
- అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలు విరివిగా పెంచాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




అధికారులతో మన మహోత్సవం కార్యక్రమంపై దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, జూన్9 ప్రభాతవార్త:** ఈ సంవత్సరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లాలో 21 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి వెల్లడించారు. సోమవారం ప్రజావాణి హాల్లో జిల్లా అధికారులు మండల అధికారులతో మన మహోత్సవం కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ఈ ఏడాది వనపర్తి జిల్లాలో 21 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి గ్రామము, మండలము, మున్సిపాలిటీకి సంబంధించిన ఒక నిర్దిష్ట ప్రణాళిక సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా మున్సిపాలిటీ మండలము గ్రామపంచాయతీ ప్రధాన రోడ్లలో ఎవెన్యూ ప్లాంటేషన్ గొప్పగా జరగాలని, రోడ్డుకు ఇరువైపుల ఎటూ కిలోమీటర్ చొప్పున పెద్ద మొక్కలు నాటాలని, తద్వారా ఉరికి మంచి కళ వస్తుందని సూచించారు. ప్రస్తుతం ఉన్న స్థితి ఫోటోలు తీసుకోవాలని, మొక్కలు నాటిన తర్వాత నెల రోజులకు తిరిగి ఫోటోలు తీసి సమర్పించాలని ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వైకుంఠ ధామాలు, సిగ్రిగేషన్ షెడ్లు వంటి వాటికి మొక్కలతో బౌండ్రీలు వేయాలని సూచించారు. ఇరిగేషన్ కాలువల పైన ఖాళీ స్థలాల్లో ఈత, తాటి వంటి మొక్కలు విస్తృతంగా నాటాలని ఆదేశించారు. అన్ని శాఖలకు మొక్కలు నాటేందుకు లక్ష్యం నిర్దేశించి ఇవ్వడం జరిగిందని లక్ష్యానికి అనుగుణంగా ఎక్కడెక్కడ మొక్కలు నాటాలో స్థలం గుర్తించి వాటిని జియో ట్యాగింగ్ చేసి టిజిఎఫ్‌యంఎస్ లాగిన్ లో అప్లోడ్ చేయాల్సిందిగా సూచించారు. తద్వారా సైట్‌కు దగ్గరలో ఉన్న నర్సరీని మ్యాచింగ్ బ్యాచింగ్ చేసేందుకు సులభంగా ఉంటుందన్నారు. కోతులు అడవిని వదిలి పట్టణాల్లోకి వస్తున్నాయని వాటికి ఆహారం దొరికే విధంగా అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలు విరివిగా పెంచాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ చివరి నాటికి లక్ష్యం మేరకు మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలని అప్పుడే నాటిన మొక్కలు బ్రతికి ఉండే అవకాశం ఉందన్నారు. ఎంపీడీఓ లు పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి వన మహోత్సవం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి 5 పళ్ళ మొక్కలు ఇచ్చే విధంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ (ఇంఛార్జ్) యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి (ఇన్చార్జి) సత్యనారాయణ, పిడి. డిఆర్డిఓ ఉమాదేవి, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- నారాయణ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట జూన్ 9 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణ కేంద్రంలోని కలెక్టర్ కార్యాల యంలో ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖా స్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

## దేవుడా మేం ఎం పాపం చేసాము

- తల్లిదండ్రులలకు కడుపుకోత
- చిన్నారులను బలికొన్న నీటికుంట
- తల్లిదండ్రుల రోదన వర్ణనాతీతం
- బొమ్మనపల్లిలో విషాదఛాయలు




మృతి చెందిన చిన్నారుల వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

**అచ్చంపేట, జూన్ 9 ప్రభాతవార్త:** నవ మాసాలు మోసి పేగు తెంచుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రుల కళ్ళ ముందు అల్లారుముద్దుగా ఆడుతూ పాడుతూ తిరుగుతున్న చిన్నారులు ఇద్దరు ఒకేసారి మృతి చెందడం ఆ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చింది. కోటి ఆశలతో తమ పిల్లలను అల్లారుముద్దుగా సాదుకుంటున్న తల్లిదండ్రులకు ఇద్దరు చిన్నారుల మృతి తీరని శాపంగా మారింది. ఎస్సై పవన్ తెలిపిన వివరాల ప్రకారం అచ్చంపేట మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన సుధాకర్, ధరణి దంపతుల ఇద్దరు కుమారులు అక్షయ్(7), చైతన్య (6)లు ఉన్నారు. సోమవారం తల్లిదండ్రులతో కలిసి చిన్నారులు ఇద్దరు తమ వ్యవసాయ పొలానికి వెళ్లారు. తల్లిదండ్రుల వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు అన్నదమ్ములు సరదా కోసం వ్యవసాయ పొలంలో ఉన్న నీటికుంట వద్ద ఆడుతూ ఉండగా ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందారు. చాలా సేపటి తర్వాత తల్లిదండ్రులు తమ పిల్లలు కనిపించడం లేదని వెతకగా నీటి కుంటలో ఇద్దరు చిన్నారులు విఘాత జీవులుగా కనిపించడంతో ఆ తల్లిదండ్రుల రోదన మిన్నంటింది. ఇప్పటివరకు కళ్ళముందే ఆడుతూ పాడుతూ తిరిగిన చిన్నారులు ఒక్కసారిగా విఘాత జీవులుగా కనిపించడంతో ఆ తల్లికి కడుపుకోత మిగిలింది. ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో బొమ్మనపల్లి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల రోదన పలువురిని కంటతడి పెట్టించాయి.

### అద్దె చెల్లించడం లేదని..

## ఎంపీడీవో కార్యాలయానికి తాళం



అమరచింతలో అద్దె చెల్లించకపోవడంతో ఎంపిడిఓ కార్యాలయానికి తాళం

**అమరచింత జూన్ 9, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని అద్దె భవనంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయం ఇంటి యజమానికి అద్దె చెల్లించకపోవడంతో ఇంటి యజమాని మహంకాళి సురేందర్ ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేశారు. సోమవారం అధికారులు విధులకు హాజరు కావడానికి రావడంతో కార్యాలయం తాళం వేసి ఉండడంతో అవ్వక్కయ్యారు. ఎంపీడీవో కార్యాలయానికి తాళం ఉండడంతో వీధులకు హాజరైన అధికారులు ఆరు బయటనే పడిగాపులు కాచారు. ఈ సందర్భంగా ఇంటి యజమాని సురేందర్ మాట్లాడుతూ, అధికారులు ఇంటి అద్దె కిరాయి డబ్బులు చెల్లించాలని నాలుగు సార్లు ఆఫీస్ కు తాళం వేస్తే గత ఎంపీడీవో మూడు లక్షల చెక్కు ఇచ్చి ఎస్ టి ఓ ఆఫీసులో ఇచ్చిన ఇప్పటివరకు బిల్లు రాలేదని ఇంటి యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ఇంటి నిర్మాణం చేసుకుంటే ప్రభుత్వ అధికారులు బిల్లును చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికీ ఆరు నెలల కిరాయిలతోపాటు గత మూడు లక్షలు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఇంటి అద్దె పూర్తిగా చెల్లించే వరకు కార్యాలయం తాళం అలాగే ఉంటుందని ఆయన అన్నారు. పలుమార్లు అధికారులు ఇంటి యజమానితో చర్చలు జరిపిన ఫలించకపోవడంతో కార్యాలయాన్ని తరలిస్తామని ఇంటి యజమానికి చెప్పడంతో ఇంటి యజమాని తాళం తీశారు. ఎంపీడీవో కార్యాలయం తరలింపు. అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలోఉన్న భవనంలోకి ఎంపీడీవో కార్యాలయం సామాగ్రిని తరలించారు. మంగళవారం నుంచి ఎంపీడీవో కార్యాలయం విధులను నిర్మిస్తామని అధికారులు తెలిపారు.



ఎంపీడీవో కార్యాలయాన్ని ఉర్దూ మీడియం పాఠశాల భవనముకు తరలింపు..పరిశీలిస్తున్న అధికారులు

## తాళలు వేసిన ఇండ్లే టార్గెట్

- దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల రిమాండ్
- డీఎస్పీ నల్లపు లింగయ్య

**మక్తల్ టౌన్, జూన్ 9 ప్రభాతవార్త:** తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలించడం జరిగిందని సోమవారం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన సమావేశంలో డిఎస్పి నల్లపు లింగయ్య తెలిపారు. నిందితుల వివరాల్లోకి వెళితే మక్తల్ మండలం జక్లేర్ గ్రామానికి చెందిన సుబ్బమ్ గారి విష్ణువర్ధన్ రెడ్డి అనే వ్యక్తి తేది:11.11.2024 నాడు వివాహానికి హాజరై తిరిగి వచ్చే సరికి ఇల్లు తాళం పగలగొట్టి దొంగతనం చేశారనే ఫిర్యాదు మేరకు మక్తల్ ఎస్సై కేసు నమోదు చేయగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాలతో డీఎస్పి పర్యవేక్షణలో మక్తల్ సీఐ, ఎస్సై క్రైమ్ పార్టీతో దర్యాప్తు ప్రారంభించారు. నారాయణపేట రోడ్ ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు పారిపోతుండగా మక్తల్ పోలీసులు పట్టుకొని విచారించగా వారి పేరు తి1 మహమ్మద్ గౌస్ తండ్రి నబీ సబ్ (25), నటరాజ్ కాలనీ, సింధనూర్ టౌన్ రాయచూరు, జిల్లా కర్ణాటక రాష్ట్రం. తి2 రాయచూర్ హనుమంత తండ్రి ఈశ్వరప్ప (38) దేవదుర్గ గ్రామం, రైచూర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారు. తాళం వేసిన ఇండ్లనే టార్గెట్ చేసి మొదటగా రెక్కీ చేసి తర్వాత దొంగతనాలకు పాల్పడుతుండేవారని వీరు అంతర్రాష్ట్ర నేరస్తులను ఉమ్మడి జిల్లాలో మహబూబ్‌నగర్, దేవరకద్ర, మరికల్, మక్తల్‌లో దొంగతనాలు చేశారని, కర్ణాటక రాష్ట్రంలో కూడా దొంగతనాలకు పాల్పడ్డారని, అనేక కేసులలో ముద్దాయిలుగా ఉండి జైలుకు కూడా వెళ్లొచ్చారని వారి వద్ద నుండి 05తులాల బంగారాన్ని రికవరీ చేయడంజరిగిందని వాటి విలువ సుమారు రూ. 4,50,000/ ఉంటుందని డిఎస్పి తెలిపారు. ఇలా పలు దొంగతనాల కేసులలో దొంగలుగా ఉన్న వీరిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని డిఎస్పి తెలిపారు. దొంగతనం కేసులను ఛేదించిన వారిలో మక్తల్ సీఐ రామ్‌లాల్, ఎస్సైలుభాగ్యలక్ష్మిరెడ్డి, ఎస్‌ఎం నవీద్, క్రైమ్ పోలీసులు అశోక్, శ్రీకాంత్, నరేష్, శశి మొదలగు వారిని డీఎస్పీ అభినందించారు.




వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

# ఏడాదిలో పదివేల అభివృద్ధి

- గతంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం
- ప్రతి గడపకూ అభివృద్ధి ఫలాలు అందిస్తాం
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 9 ప్రభాతవార్త:** అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకు అందిస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నగరపాలక పరిధిలోని వేంకటేశ్వర కాలనీ వార్డు నెంబర్ 1లో రూ.1 కోటి 4 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్‌ను, అప్పన్నపల్లి శ్రీనగర్ కాలనీ వార్డు నెంబర్ 3లో కోటి నాలుగు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎక్కడా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను నిర్మించలేదని, ఏ వీధిలో ప్రయాణం చేయాలన్నా నరకం చూసేవాళ్ళం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే నగరంలోని ప్రతి వార్డులో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను యుద్ధ ప్రాతిపదికన నిర్మించడం జరుగుతుందని ఆయన చెప్పారు. మున్సిపాల్టీగా ఉన్న మహబూబ్‌నగర్‌ను కార్పోరేషన్‌గా మార్చుకోవడం జరిగిందని ఇక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అధిక నిధులు తెచ్చి మహబూబ్‌నగర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి కేవలం సంవత్సర కాలంలో జరిగిందన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రతి కాలనీలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, తిరుమలవెంకటేష్, రామాంజనేయులు, శివశంకర్, ఖాజా పాషా, ప్రశాంత్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పిట్లరవి, రాణి, శివ, రాము, శేఖర్, శ్రీనివాసులు, కాలనీ పెద్ద సూర్యనారాయణ, జయరాములు, రామిరెడ్డి, నర్సింహులు, డిఈఈ నర్సింహులు, ఎఇ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే అన్ని వర్గాలకు న్యాయం : నారాయణపేట ఎమ్మెల్యే డా. పర్ణికరెడ్డి




ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే




మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

**నారాయణపేట టౌన్, జూన్9 ప్రభాతవార్త:** నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేర్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని నారాయణపేట ఎమ్మెల్యే డా. పర్ణికరెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట శిలా గార్డెన్‌లో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చేతుల మీదుగా నారాయణపేట మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల వారిని ఆదుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. నిరుపేదల పేదింటి చిరుకాల కోరిక సొంతింటి కలను నెరవేర్చడం రేవంత్ రెడ్డి ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతిల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు అందజే స్తున్నారు. ఐదేళ్లలో ఇల్లులేని పేదవాళ్లు లేని నియోజకవర్గంగా నారా యణపేట మారుతుందన్నారు. లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణం మొదలు పెట్టి పూర్తి చేయాలని గృహప్రవేశాలకు వస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. అదేవిధంగా తెలంగాణ మేధావుల సంఘం ఆధ్వర్యంలో సివిఆర్ భవన్‌లో రైతు అవగాహన సదస్సు నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా ఉచిత విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## 11ఏళ్ల మోడీ పాలన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఏ ఎన్నికైనా..గెలుపే లక్ష్యంగా కార్యకర్త పని చేయాలి
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అల్జాపూరి శ్రీనివాస్



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**నారాయణపేట టౌన్, జూన్ 9 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన సాధించిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అల్జాపురి శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ పిలుపునిచ్చారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన బిజెపి జార్యశాల సమావేశం జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్యయాదవ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో శ్రీనివాస్, నాగురావు నామాజీ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఫాల్యాలను ఎండగట్టి ఏ ఎన్నిక అయినా బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల గారడితో 6 అబద్ధాలు 66 మోసాలతో అధికారంలోకి వచ్చిందన్నారు. రైతు రుణ మాఫి పూర్తి కాలేదు, ఏడాది అయినా రైతు భరోసా పూర్తిగా లేదని, మహాలక్ష్మి పేరుతో మహిళలను మోసం చేశారని అన్నారు. అలాగే గృహ జ్యోతితో మహిళలను మోసం చేశారని, వృద్ధులకు చేయూత అందించలేదని, యువత వికాసం మరిచారని సొంతిల్లు కలగానే మిగిలిపోయిందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు రోడ్డున పడ్డారనీ అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ దోచుకోవడంలో రెండు పార్టీలు ఒక్కటేనని, అంతే కాకుండా పదేళ్లు బిఆర్ఎస్ కె.ట్యాక్స్ ఇప్పుడు కాంగ్రెస్ ఆర్ఆర్ ట్యాక్స్ చెల్లిస్తున్నదని విమర్శించారు. అలాగే ప్రజా స్వామ్యాన్ని పాతర వేశారని ప్రజలు వీరి పాలనలో భూమి, ఇళ్లు కోల్పోయారని రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు చేశారని ఆడబిడ్డలు ఆక్రందనలు చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదంతో చేపట్టిన సంక్షేమ పథకాలను, వక్ఫ్ బోర్డు రద్దీతో ముస్లింలకు ఏమి నష్టం లేదన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని బిజెపి గెలుపుకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ఆపరేషన్ సిందూరతో ప్రధాని నరేంద్రమోడీ పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పడమే కాకుండా ప్రపంచ దేశాల్లో ఏకాకిని చేశారని అన్నారు. కరోనా నాటి నుంచి పేదలు ఆకలితో అలమటించే పరిస్థితిని దూరం చేస్తూ ఉచితంగా ప్రతి ఒక్కరికీ 5 కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా అనేక రంగాల్లో అభివృద్ధిని సాధించారని అన్నారు. వాటిని ప్రజలకు వివరిస్తూ సంస్థాగతంగా పార్టీని మరింత పటిష్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రతంగ్ పాండురెడ్డి, అమర్ కుమార్ దీక్షిత్, పగుడాకుల శ్రీనివాసులు, గోవర్ధన్ గౌడ్, రాష్ట్ర, జిల్లా, మండల పదాదికారులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సత్వర న్యాయమే లక్ష్యం

- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, జూన్9 ప్రభాతవార్త:** ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా పోలీసు అధికార యంత్రాంగం ముందుకు సాగాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ డి.జానకి పర్యవేక్షణలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే కార్యక్రమం కొనసాగుతున్నది. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 25 ఫిర్యాదులు అందాయి. సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో జిల్లా ఎస్పీ నేరుగా ఫోన్‌లో మాట్లాడి, ప్రతీ ఫిర్యాదును చట్టపరమైన విధంగా వేగంగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంగా చూస్తూ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడమే మా ముఖ్య ఉద్దేశ్యం" అని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో అధికారులు మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, అవసరమైన స్థాయిలో పరిశీలించి, చట్టబద్ధంగా పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశాన్ని పొందుతున్నారు.

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- నారాయణ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణ పేట, జూన్ 9 ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచరాదని, ప్రజలకు తక్షణమే న్యాయం అందించి పోలీస్ వ్యవస్థ పై నమ్మకం భరోసా కలిగేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మంది ఫిర్యాదులను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి వెంటనే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు, ఎఫ్ఐఆర్ కాఫీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం


అమరచింత : జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అమరచింత జూన్ 9,ప్రభాతవార్త:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అమరచింత జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జయశంకర్ బడిబాట కార్యక్రమం సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని ఆమె కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు ఏకరూప దుస్తులు ఉచితంగా అందించ బడుతున్నాయని అలాగే విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందని ఆమె తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల భారం మోయలేక తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఫీజులు లేని ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను తప్పకుండా పంపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## సాలార్‌నగర్‌లో డిజిటల్ సర్వేను ప్రారంభించిన జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్

**గండీడ్ జూన్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి సర్వేను గండీడ్ మండల పరిధిలోని సాలార్‌నగర్ గ్రామం ఎంపికైంది. పైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన భూ భారతి డిజిటల్ సర్వేను సోమవారం సాలార్ నగర్ గ్రామంలో మహబూబ్ నగర్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహనరావు ప్రారంభించారు. అనంతరం సర్వే ఏజెన్సీతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీ కిషన్ రావు, ఏజెన్సీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



టియుసిఐ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**అమరచింత జూన్ 9,ప్రభాతవార్త:** కార్మికుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తున్న టియుసిఐ కార్మిక సంఘం వనపర్తి జిల్లా ప్రథమ మహాసభలు ఈనెల 11న అమరచింత పట్టణంలో నిర్వహిస్తున్నామని టియుసిఐ జిల్లా కోశాధికారి, సిరాజు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి, కె. రాజన్న తెలిపారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలను పూర్తిగా రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక చట్టాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని వారు అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అప్పజెప్పడానికి కుట్ర పన్నుతుందని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలకు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో ఆందోళన సిద్ధమవుతామని వారు తెలిపారు. అలాగే ఈనెల 11న జరిగే మహాసభలకు కార్మికులు భారీగా హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు సామెల్, కురుమన్న, భక్త రాజ్, మసలమని, జిలాని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య


బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**జడ్చర్ల (బాలానగర్), జూన్ 9 ప్రభాతవార్త:** బాలానగర్ మండలంలోని అమ్మపల్లి, గౌతపూర్, అప్పాజీపల్లి, బోడగుట్ట తండా గ్రామపంచాయతీల పరిధిలో మండల ఎంఈఓ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలలోని ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతోపాటు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం కూడా లభిస్తుందన్నారు. ఇలాంటి అవకాశాన్ని నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గిరిజనులను అవమానపరుస్తుంది

◆ బిజెపి మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్

**జడ్చర్ల (బాలానగర్), జూన్ 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ గిరిజనులను అవమానపరుస్తుందని బాలానగర్ బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గిరిజనుల ఆస్తులను కొల్లగొట్టి, ప్రశ్నించే బంజారా బిడ్డలను, బంజారా రైతులను, బంజారా ఉద్యోగులను జైల్లో పెడుతున్నారన్నారు. లంబాడ సామాజిక వర్గాన్ని మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం లంబాడ సామాజిక వర్గాన్ని అవమానించినట్టే అని అన్నారు. ఈ విషయంపై గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో గిరిజనులను తృతీయ శ్రేణి నాయకులుగా పరిగణిస్తున్నారని విమర్శించారు.

## తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**ఉప్పునుంతల, జూన్ 9 ప్రభాతవార్త :** తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల బాలురపాఠశాల ఉపాధ్యాయులు ముందస్తు ప్రొ॥ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను అందించడం, 5వ తరగతి గురుకుల ప్రవేశాల కోసం ప్రత్యేక తరగతులు, కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు, స్పోకెన్ ఇంగ్లీష్, భోధనోపకరణాలతో అర్థవం తమైన కృత్యాధార బోధన ఎఫ్ఎల్ఎన్ విధానంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం, కృత్రిమ మేధా ఆధారంగావిద్యాబోధన విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, వర్క్‌బుక్స్, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని అన్నారు. బడిఈడు పిల్లలు అందరూ మనకు అందు బాటులో ఉన్న ప్రభుత్వ బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఇంటింటి ప్రచారంలో ఆపాఠశాల హెచ్ఎం ఎం.శ్రీనివాసులు, అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ ఆలూరి అరుణ లింగమయ్య, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగిత, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**వెల్టూర్‌లో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రొ॥ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని వెల్టూర్ హైస్కూల్ హెచ్ఎం రవి శేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు.


ఉప్పునుంతలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బాలుర పాఠశాల ఉపాధ్యాయులు

## గ్రామసభలు నిర్వహించకుండానే పనుల నిర్మాణం!?

**ఖిల్లాగణపురం. జూన్9, ప్రభాతవార్త:** గ్రామసభలను నిర్వహించ కుండానే అధికార పార్టీ నాయకులు తమ ఇష్టానుసారంగా ఎన్నార్జి జిఎస్, పథకంలో సిసి రోడ్లు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో దళిత వాడలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అధికార పార్టీకి చెందిన అగ్రవర్ణాల వారి ఇండ్ల ముందు డ్రైనేజీలు నిర్మాణం చేసుకున్న సంఘటన మండలంలోని మల్కిమియన్ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన యువకులు గ్రామస్తులు సోమవారం స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ కు ఇట్టి విషయమై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లా డుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా గ్రామంలో వేసిన సిసి రోడ్లు ఒక్కో రోడ్లో ఒకటి రెండు మాత్రమే అధికార పార్టీకి చెందిన వారి ఇండ్ల ముందు వేశారని ఇటీవల దళితవాడల అభివృద్ధి పేరిట స్థానిక ఎమ్మెల్యే ఎస్సీ కాలనీలో అభివృద్ధి పనుల పేరిట భూమి పూజలు చేశారని ఎస్సీ వాడలో డ్రైనేజీ నిర్మాణ కోసం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేశారు. మంజూరైన పనిలో మూడు ఇండ్లను కలుపుతూ 50 మీటర్ల రోడ్డును బలహీన వర్గాల కాలనీలో నిర్మాణం చేశారు. 100 మీటర్లకు పైగా రోడ్డును అధికార పార్టీకి చెందిన అగ్రకులాల వాళ్ళ ఇంటి ముందు ఏర్పాటు చేశారని, అదే వరుసలో ఉన్న బీసీ కులానికి చెందిన రెండు ఇండ్లకు డ్రైనేజీని ఆపివేశారని ఈ విషయంలో గతంలో కాలనీ వారు అందరూ నిలదీస్తే మా ప్రభుత్వం మాకు నచ్చిన చోట వేసుకుంటామని నిర్లక్ష్యంగా చెప్పారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళిత వాడలో ఎందుకు వేయలేకపోయారని ఈ విషయమైగతంలో ఎంపీడీవోకు వివరించడంతో ఎంక్వయిరీ నిర్వహించారు. కానీ ఇప్పటివరకు ఆ రెండిళ్లకు డ్రైనేజీ సౌకర్యం కల్పించ లేదని జిల్లా కలెక్టర్ పట్టించుకుని ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కోరారు.


ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా వేస్తున్న డ్రైనేజీలో రెండు ఇళ్లను వదిలివేసిన దృశ్యం


పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు ఇస్తున్న గ్రామస్తులు

## భూత్పూర్ ఎనిమిదో వార్డులో విస్తృత పర్యటన

- వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో వార్డుల సమస్యలు పరిష్కరిస్తాం : మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్

**భూత్పూర్,జూన్ 9,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదోవార్డు అమిస్తాపూర్‌లో భూత్పూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అధికారులు,ప్రజాప్రతినిధులు ఆదివారం విస్తృతంగా పర్యటించారు.వార్డుల్లో ఇంటర్నల్ రోడ్లు,డ్రైనేజీల నూతన నిర్మాణాల పనులు,మంచినీట సరఫరాపై వార్డు సభ్యులు,ప్రజలను అడిగి తెల్సుకున్నారు.ప్రభుత్వం పట్టణాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మరమ్మత్తులు, నూతన నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మానరేందర్‌లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సూరిన్‌టెండెంట్ నర్సింహులు,స్వచ్ఛ సర్వేచ్ఛన్ ఇంచార్జి శివప్రసాద్,పీహెచ్‌సీ ఎంఒ మొహ్మద్ అబ్దుల్ రబ్,హెచ్ఏ శ్రీనివాసులు,ఆర్పీ బాలస్వామితో పాటు కాంగ్రెస్ నాయకులు లాలూ నాయక్,అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.


వార్డులో నిర్మాణ పనులు చేపడతున్న మున్సిపల్‌శాఖ అధికారులు,సిబ్బంది

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

◆ భూ భారతి చట్టం అమలుతో సమస్యలకు మార్గం సుగమం : తహసీల్దార్ ప్రమీల

**ఉప్పునుంతల, జూన్ 9 ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం అమలతో సమస్యలకు సుగమమని తహసీల్దార్ ప్రమీల అన్నారు. సోమవారం మండలంలోని వెల్టూరు గ్రామంలో తహసీల్దార్ ప్రమీల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలా రోజుల నుంచి భూ సమస్యలతో సతమతమవుతున్న రైతాంగానికి రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం కావడానికి ఎంతో దోహదపడతాయని, సదస్సులో విన్నవించుకున్న దరఖాస్తులను రెవెన్యూ సదస్సులుపూర్తి అయిన వెంటనే క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ సదస్సులో వివిధ భూ సమస్యలపై 45 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ సదస్సులో తహసీల్దార్ ప్రమీల తో పాటు రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ బలరాంనాయక్, సిబ్బంది శివ, శంకర్, స్వప్న, గ్రామ రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**మర్రిపల్లిలో:** భూ సమస్యల పరిష్కారానికి నిర్వహించిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉప తహసీల్దార్ పరుష్ నాయక్ సూచించారు. రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం మండలంలోని మర్రిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూభారతి 2025 చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఉప తహసీల్దార్ పరుష్ నాయక్ పేర్కొన్నారు. రైతులు వివిధ సమస్యలపై 24 దరఖాస్తులు సదస్సులో విన్నవించుకున్నట్లు ఉప తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ సదస్సు లో ఉప తహసీల్దార్ పరుష్ నాయక్‌తో పాటు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజాత, జూనియర్‌అసిస్టెంట్ అబ్రహార్, సిబ్బంది ఆదిత్య, రమణమ్మ, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు. నేడు మంగళవారం భూభారతి 2025 చట్టం అమలుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు నేడు మంగళవారం మండలం లోని విగ్నేష్‌పూర్, మామిళ్ళపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ప్రమీల, ఉప తహసీల్దార్ పరుష్ నాయక్‌లుతెలిపారు. ఈ సదస్సులకు భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు అర్జీల ద్వారా సమస్యను సదస్సులో విన్నవించుకోవాలని వారు తెలిపారు. సకాలంలో సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.



మర్రిపల్లి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఉప తహసీల్దార్ పరుష్ నాయక్

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనారిటీలకు మొండిచేయి

- ◆ కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి
- ◆ చట్టసభల్లో ముస్లింలకు అన్యాయం
- ◆ రాష్ట్ర మంత్రివర్గంలో దక్కని చోటు
- ◆ వనపర్తి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ షేక్ జహంగీర్

**వనపర్తి, జూన్ 9 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలను అధికార కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ఎదగకుండా బొంద పెడుతుందని ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్ కోసం మాత్రమే వాడుకుంటుందని భారత రాష్ట్ర సమితి మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ షేక్ జహంగీర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణలో మాయ మాటలు 420 అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ముస్లింలకు ఇచ్చిన హామీ డిక్లరేషన్‌లో అనేక అంశాలు పొందపరచి అమలు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 45 నియోజకవర్గాలలో ముస్లింల ప్రభావం ఉందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా 45 నియోజకవర్గాలలో ముస్లింలకు ఓటు బ్యాంకు కలిగి ఉందని ఆయన గుర్తు చేశారు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 14 శాతం జనాభా కలిగిన ముస్లింలకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం లేదని అదేవిధంగా శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యేలు కూడా ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నాయకులు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. గతంలో 10 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన భారత రాష్ట్ర సమితి నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ముస్లింలకు బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించిన సంగతి ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా రెవెన్యూ శాఖ మంత్రిగా హోంశాఖ మంత్రిగా మహమూద్ అలీపని చేశారని. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు చట్టసభలలో అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది ముస్లిం మైనార్టీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని ఇప్పటికి కూడా చెక్కుచెదరకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన ముస్లిం మైనార్టీలను ఎందుకు ఈ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని ఆయన ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణలోముస్లిం మైనార్టీలకు ఈ ప్రభుత్వం మొండిచేయి చూపించడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు తప్పుడు హామీలు అమలు కానీ హామీలు సాధ్యం కానీ అనేక మోసపూరితమైన హామీలు ఈ ప్రభుత్వం ఇచ్చిందని ప్రజలు ఇప్పటికే ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి ముస్లింమైనార్టీ ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## భూ సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్న అధికారులు

◆ సిపిఐ నాయకులు

**వీపనగండ్ల,జూన్9,ప్రభాతవార్త;** భూ సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు విఫలమవుతున్నారని సిపిఐ నాయకులు గోపాల్ విమర్శించారు. సోమవారం నాడు బొల్లారంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో వారు మాట్లాడారు. భూ సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. సర్వేనెంబర్లు 618,106 సర్వే నెంబర్లలో రైతుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఎమ్మార్వో వరలక్ష్మికి 618 ,106 సర్వే నెంబర్లలో సమస్యలను వివరిస్తూ స.నెం 618 భూమి గ్రామకంఠం లో ఉందని, ఆ భూమికి రైతులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేసి, దశాబ్దాలుగా ఆ భూమిలో ఇండ్లు కట్టుకొని నివసిస్తున్న వారికి పర్మిషన్లు ఇవ్వలేదని వారు తెలిపారు. అలాంటి వాటికి అనుమతులు ఇవ్వాలని పేదలకు ఇండ్లు మంజూరు చేసి ప్రభుత్వం ద్వారా కట్టించాలని వారు తెలిపారు. సర్వే నెంబర్ 106లో ఉన్న ప్రభుత్వ భూమి అన్నారు. దళితులకు గతంలో పట్టాలు ఇవ్వగా వారు సాగు చేసుకుంటున్నారన్నారు. రెవెన్యూ రికార్డులో కూడా వారి పేర్లు ఉండేవని, ధరణివచ్చినప్పుడు పేర్లు రికార్డుల నుంచి మాయమయ్యాయన్నారు. పూర్తిస్థాయిలో విచారించి రికార్డుల్లో ఎక్కించాలన్నారు. అంతేగాక 106 సర్వే నెంబర్లో అసలు భూమిలేని రైతుల పేర్లు రెవెన్యూ రికార్డుల్లో ఉన్నాయన్నారు. వాటిని తొలగించి సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలన్నారు. అనంతరం ఈ సమస్యలపై తహసిల్దార్ వరలక్ష్మికి మెమొరన్నం అందజేసినట్టు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 618 గ్రామకంఠం భూమిపై విచారణ చేపడతామని, తన పరిధిలో ఉంటే పరిష్కరిస్తామని లేదంటే జిల్లా కలెక్టర్కు నివేదిస్తామని,106లో ఉన్న భూ సమస్య కూడా తీరుస్తామని ఎమ్మార్వో వరలక్ష్మి హామీ ఇచ్చారని సిపిఐ నేతలు తెలిపారు. ఈ సర్వే నెంబర్ల భూమిలో ఉంటున్న రైతులు కూడా ఎమ్మార్వో కు దరఖాస్తులు ఇచ్చారన్నారు. మండల కార్యదర్శి ఎం కురుమయ్య, గ్రామ కార్యదర్శి చల్మామారెడ్డి, నేతలు వేమన్న, తిరుపతయ్య, డి శివ, కృష్ణయ్య ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.


భూభారతి రెవెన్యూ సదస్సులో నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ కార్యకర్తలు

## ధన్వాడ పంచాయతీ కార్యాలయంలో భూభారతి సదస్సు

**నారాయణ పేట, జూన్ 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం పై తహసిల్దార్ సింధుజ మాట్లాడుతూ భూ సమస్యలు ఏమైనా ఉంటే ఈ సదస్సులో విన్నవించుకొని సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రభుత్వము ఏర్పాటు చేసిన ఈ భూ భారతి సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ శ్రీనివాస్,డిప్యూటీ తహసిల్దార్‌తోపాటుగా రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ


అయ్యవారిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**ఉప్పునుంతల, జూన్ 9 ప్రభాతవార్త :** ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డిలు ఆధ్వర్యంలో ముగ్గులు పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని అయ్యవారి పల్లి, పిరట్వాన్‌పల్లిలో పాల్గొన్నారు. అదే విధంగా మండల కేంద్రమైన ఉప్పునుంతల, దేవదారికుంట తాండ, దాసర్లపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులు ముగ్గులు పోసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి, మాజీ సర్పంచ్ చెన్‌రెడ్డి ఊర్మిళ యాదిరెడ్డి, గ్రామస్తులు నరేందర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నిరంజన్, సర్‌రాం, ఉప్పరి సైదులు, తిరుపతయ్య, చంద్రశేఖర్ రెడ్డి, పెనిమిళ్ళ జంగిరెడ్డి, గోకారం శ్రీనివాసులు (మదనాగుల), ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ధన్వాడ మండల కేంద్రంలో ముదిరాజుల ఆనందోత్సవ సంబరాలు

**నారాయణ పేట, జూన్ 9 ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలో శ్రీ నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో వాకిటి శ్రీహరి ముదిరాజ్ మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా ముదిరాజ్ కుల బంధువులందరూ ఆనందోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనం నుండి బస్టాండ్ వరకు డప్పులతో,బాణాసంచలతో ఆనందోత్సవ ర్యాలీని చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముదిరాజ్ నాయకునికి మంత్రి పదవి ఇచ్చినందుకు ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ముదిరాజులను బిసి డి నుండి బీసీఏ కు రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ యువకులు నాయకులు పెద్దలు ఆనందోత్సవాన్ని పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీరటి రామ చంద్రయ్య ముదిరాజ్,మార్కెట్ కమిటీడైరెక్టర్, నీరటివెంకటయ్య నీరటి నారాయణ, సంద చిన్న నరసింహులు, నీరటి అశోక్, నీరటి శ్రీశైలం, గువ్వలపల్లి వెంకట రాములు, నీరటి శివ కుమార్, సంద రాజు, సంద బాలరాజు టప్ప రాజు, రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

**అమరచింత, జూన్ 9, ప్రభాతవార్త;** రైతులు తమ వ్యవసాయ పొలంలో భూసార పరీక్ష నిర్వహించుకొని పంటలకు అనుగుణంగా రైతులు పంటలు పండించుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రాజేందర్ రెడ్డి, కెవికె సైంటిస్ట్ డాక్టర్ రమ్య రైతులను కోరారు.వికాసి కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అమరచింత మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు తమ వ్యవసాయ పొలంలో భూసార పరీక్షలు నిర్వహించుకొని పంటలకు అనుగుణంగా రైతులు పంటలు వేసుకోవాలని వారు రైతులను కోరారు. వానాకాలంలో రైతులు తక్కువ పెట్టుబడితో ఆముదం, కందిపప్పు, కుసుమ పంటలు వేసుకొని ఇంటర్ క్రాప్ట్ పద్ధతుల ద్వారా రైతులు అధిక ఆదాయం పొందాలని వారు రైతులను కోరారు. అలాగే రైతులు ఆయిల్ ఫామ్ పంటలపై మొగ్గ చూపాలని ఆయిల్ ఫామ్ కంపెనీ రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే రైతులు నాణ్యమైన విత్తనాలను విక్రయించి షాపు యజమాని దగ్గర రసీదు తీసుకోవాలని వారు రైతులను కోరారు. రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ నూనె గింజల ఉత్పత్తి కంపెనీ హైదరాబాద్ బాల ప్రకాష్ గౌడ్, సతీష్, మండల వ్యవసాయ అధికారి, అరవిందు, నందకిషోర్ రెడ్డి, శివకుమార్ వీరితోపాటు రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టాలంటే గ్రామస్థాయి బాలల కమిటీలు కీలకం

**వీపనగండ్ల,జూన్9, ప్రభాతవార్త;** బాల్య వివాహాలను అరికట్టాలంటే గ్రామస్థాయిలో బాలల కమిటీ లే కీలకం అని వనపర్తి జిల్లా బాలల పరిరక్షణ కమిటీ సోషల్ వర్కర్ ఎం నరేందర్ అన్నారు. సోమవారం నాడు వల్లభాపురం గ్రామంలో బాలల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ శిశు వికలాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ వనపర్తి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో వీపనుగండ్ల మండల,వల్లబాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు , బలోపేత సమావేశం నిర్వహించడం జరిగింది అని అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ బాల్యవివహలు నిర్మూలించాలంటే గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు చాలా కీలకం అని తెలియజేశారు. గ్రామంలో ఉన్న బాలల వయసు వారిగా జాబితా తయారు చేసుకుని 15 నుండి 18 సంవత్సరాలు వయసు ఉన్న బాలలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలి అని తెలిపారు. అలాగే చాలా వరకు పిల్లలు స్కూల్ డ్రాపౌట్ అవుతుంటారు ఇలా కావడం వలన కచ్చితంగా బాల్యవివహం జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి వారు చదువు ఆపకుండా చదివేల చెయ్యడం వలన బాల్యవివహాలుఅరికట్టవచ్చును అని తెలియజెయ్యడం జరిగింది. అలాగే అత్యవసర సమయంలో బాలలకు ఎలాంటి సమస్య ఉన్న చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098,112,100 కాల్ చేసి తెలుపగలరని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి శ్రీమతి స్వాతి,పాఠశాల ఉపాద్యాయులు శ్రీ. రవి,అంగన్వాడీటీచర్,ఆశకార్యకర్తలు,మహిళా సంగం సభ్యులు, గ్రామ పెద్దలు మరియు బాలలు పాల్గొనడం జరిగింది.


బాలల సమావేశంలో మాట్లాడుతున్న సోషల్ వర్కర్ నరేందర్

## శివకుమార్‌ను అభినందించిన తెలంగాణ గవర్నర్



శివకుమార్‌ను అభినందిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**కల్వకుర్తి, జూన్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో కల్వకుర్తి పట్టణానికి చెందిన శివకుమార్ జాతీయ యువ జన అవార్డు అందుకున్న సందర్భం గా ప్రత్యేకంగా రాజ్‌భవన్‌కు ఆహ్వా నించి అభినందించారు. ఈ సందర్భంగా శివకుమార్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారిని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందిం చారు. అనంతరం శివకుమార్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, రైతులకు వ్యవసాయ సమాచారం వీడియోల ద్వారా చేస్తున్న కృషిపై ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. యువత సామాజిక సేవారంగంలో తమ ముద్రను చూపించాల్సిన అవసరం ఉందని, శివకుమార్ యూట్యూబ్ ద్వారా వేలాది మంది రైతులకు వ్యవసాయ పంటల దిగుబడి పెంచే ప్రయత్నాన్ని అభినందించారు. శివకుమార్ చేసిన అవయవ దానం అంశాన్ని చర్చించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ భుజం తట్టి గ్రేట్ పర్సన్ అని కొనియాడారు. రానున్న రోజుల్లో కల్వకుర్తిలో నిర్వహించే సేవా కార్యక్రమంలో సైతం పాల్గొంటానని గవర్నర్ అన్నారు. దాదాపుగా గవర్నర్ శివ కుమార్ తో 20నిమిషాల పాటు భేటీ అయ్యారని శివ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, సేవా బృందం సభ్యుడు లక్ష్మినరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నక్సలైట్లు ఆయుధాలు వదలాలి..

### శాంతిని నెలకొల్పాలి : ఏబీవీపీ కార్యదర్శి అక్కి వంశీ



మాట్లాడుతున్న ఏబీవీపీ కార్యదర్శి అక్కి వంశీ

**వెల్దండ, జూన్ 9 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి నియోజకవర్గం వెల్దం డ మండల శాఖ ఆధ్వర్యంలో నక్సలైట్లు ఆయు ధాలను వదిలి జన స్రవంతిలో కలువాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఏబీవీపీ కార్యదర్శి అక్కి వంశీ మాట్లా డుతూ ప్రజాస్వామ్య దేశంలో హింస ద్వారా దేనిని సాధించలేరని, ఇప్పటివరకు మావోయిజం పేరుతో నక్సలైట్లు సాధించింది శూన్యమని, నక్సలైట్ ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలువాలని పేర్కొన్నారు. మన భారతదేశానికి స్వాతంత్ర అహింసా మార్గంలో వచ్చిందని, మొన్న టికి మొన్న తెలంగాణ ఉద్యమం కూడా అహింసా మార్గంలోనే ప్రజాస్వామ్యబద్ధంగా సాధించు కున్న విషయం అందరికీ తెలిసిన విషయమేనన్నారు. మన రాష్ట్రంలోని కొంతమంది మేధావుల రూపంలో చలా మణి అవుతున్న అర్బన్ నక్సలైట్లు యూనివర్సిటీలో చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థుల యొక్క అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారికి లేనిపోని మాటలు చెబుతూ అడవుల్లోకి వెళ్లేటట్టు ప్రోత్సహిస్తున్నారు. మావోయిజం మంచిది అని చెప్పే ఈ మేధావులు మరి వారి పిల్లల్ని అడవుల్లోకి పంపించకుండా అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకి పంపించి చనిపోయిన నక్సలైట్ల శవాల మీద పేలాలు ఏరుకునే రాజకీయంఈ అర్బన్ నక్సలైట్లు చేయడం దౌర్భాగ్యమని, ఈరోజు ఎక్కడైతే మావోయిజం ఉందో అక్కడ రోడ్లు వేయలేని పరిస్థితి, పాఠశాలలను కట్టలేని పరిస్థితి, మంచి వైద్యం అందించ లేనటువంటి దౌర్భాగ్య పరిస్థితులు అనేకంగా ఉన్నాయన్నారు. ఎక్కడైతే నక్సలైట్ల ఉనికి లేదో అక్కడ నాణ్యమైన రోడ్లు, మంచి పాఠశాలలు, వైద్య సౌకర్యాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగైనటువంటి విషయాన్ని మనం ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. నక్సలిజం ఖచ్చితంగా అభివృద్ధి నిరోధక సిద్ధాంతమన్నారు. నక్సలైట్లు చెప్పే శాంతి చర్చలు ఏవైతే ఉన్నాయో కేవలం వారి యొక్క ఉనికి ప్రమాదంలో పడే పరిస్థితి వచ్చినప్పుడే నక్సలైట్లు శాంతి చేర్చాలని పేరుతో అర్బన్ నక్సలైట్ల ద్వారా ప్రభుత్వాలకు రాయబారాలు పంపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

### ■ పంచాయతీ కార్యదర్శుల జిల్లా సంఘం అధ్యక్షులు రాజు

**వెల్దండ, జూన్ 9 ప్రభాతవార్త:** పంచాయతీ కార్యదర్శుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలు పరిష్క రించాలని పంచాయతీ కార్యదర్శుల జిల్లా సంఘం అధ్యక్షులు రాజు, వెల్దండ పంచాయతీ కార్యదర్శి గిరిలు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ రేవంత్‌రెడ్డికి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు, గిరి గౌడ్‌లు మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన ట్రెజరీ యందు పెండింగ్లో ఉన్న చెక్కులను వెంటనే క్లియర్ చేయాలని పంచాయతీలలో నిధులు లేక చెక్కులు జనరేట్ చేయని పెండింగ్ బిల్లుల వివరాలు సేకరించి వీటికి అనుగుణంగా పంచాయతీ వారిగా నిధులు విడుదల చేయాలని, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల యొక్క నాలుగు సంవత్సరాల విధి నిర్వహణ కాలాన్ని సర్వీస్‌గా పరిగణిస్తూ ప్రొహిబిషన్ డిక్లేర్ చేయడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో ఈశ్వర్‌జి, పంచాయతీ కార్యదర్శి రవీందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కర్ని శ్రీలింగమయ్య స్వామి ఉత్సవాలు ప్రారంభం



శ్రీ లింగమయ్యస్వామి వారి ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, జూన్ 9 ప్రభాతవార్త:** మక్తల్ మండ లంలోని కర్నిలో వెలసిన శ్రీ లింగమయ్య స్వామి ఉత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమ య్యాయి. ప్రతి ఏటా రెండు రోజుల పాటు ఘనంగా జరిగే శ్రీ లింగమయ్య స్వామి వారి వార్షిక ఉత్సవాలలో భాగంగా మొదటి రోజైన సోమవారం స్వామివారి జల్ది బిందె కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని కృష్ణానది వరకు కాలినడకన ఊరేగింపుగా తీసుకెళ్లారు. కృష్ణానది నుంచి తీసుకువచ్చిన పవిత్ర కృష్ణా జలాలతో గ్రామ సమీ పంలో వెలసిన శ్రీ లింగమ య్య స్వామి వారి ఆలయంలో స్వామివారికి పుష్కర స్నానం నిర్వహిం చారు. ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన కాగు (కుండలలో తయారు చేసిన నైవేద్యం, పచ్చి పులుసు) ల సమర్పణ కార్యక్రమం మంగళవారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరుకానున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ నిర్వాహకులు కోరారు.

## జేఈఈ ర్యాంకర్ సంపత్ కుమార్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

**అమరచింత, జూన్ 9, ప్రభాతవార్త ;** అమరచింత పట్టణానికి చెందిన సంపత్ కుమార్ జేఈఈ మెయిన్ అడ్వాన్స్ ఆల్ ఇండియా 412 వ ర్యాంకు సాధించి ఐఐటి కి అర్హత సాధించిన సంద ర్భంగా సోమవారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే, చిట్టెం రామ్మోహన్ రెడ్డి అమరచింత పట్టణంలోని విద్యార్థి స్వగృహంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బీ.తీ. రాజేందర్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అక్కల నర్సింగ్ గౌడ్, టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, మరేడి నరేష్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, చిన్న బాలరాజ్, లత తదితరులు ఉన్నారు.

## నర్వ నూతన ఎస్సైగా పబ్బతి రమేష్





**నర్వ, జూన్ 9 ప్రభాతవార్త :** నర్వ మండల నూతన ఎస్సైగా పబ్బతి రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకు ముందునారాయణపేట జిల్లా విఆర్‌లో విధులు నిర్వహి స్తూ అక్కడి నుండి నర్వకు బదిలీ అయ్యారు. నర్వ ఎస్సైగా పనిచేస్తున్న కుర్మయ్య నారా యణపేట విఆర్‌కు బదిలీ అయ్యారు. నర్వ నూతన ఎస్సైగా పబ్బతి రమేష్ బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ని జిల్లా ఎస్పీ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందించడం జరిగింది. ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపి మండల పరిధిలోని ఠానాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై రమేష్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

### వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా





ధర్నా నిర్వహిస్తున్న వ్యవసాయ కూలీలు

**ఉట్కూరు, జూన్ 9 ప్రభాతవార్త :** ఉట్కూరు మండల కేంద్రంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎ కెఎంఎస్) ఆధ్వర్యంలో ఉట్కూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా చేపట్టారు. ఎల్కోటి చెన్నప్ప అధ్యక్షత వహించగా ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీమ్, మండల కార్యదర్శి కె.మల్లేష్ జిల్లా నాయకులు కనక రాయుడు మాట్లా డుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎలాంటి షరతు లేకుండా వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ.12,000 వెంటనే అమలు చేయాలి నేటి వరకు ఇవ్వవలసిన పద్దెనిమిది వేల రూపాయలను ప్రతికూలి అకౌంట్లకు వెయ్యాలని డిమాండ్ చేశారు. గ్రామ సభలు నిర్వ హించి వ్యవసాయ కూలీలను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. మూడు ఎకరాల లోపు భూమి కలిగిన సన్నా, చిన్న కారు రైతులు ఏడాది పొడుగునా వ్యవసాయ కూలీలు గానే బ్రతుకుతున్నారని వీరందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సామాజిక పెన్షన్లకు ఇచ్చే రూ.24 వేలనువ్యవసాయ కార్మికులందరికీ వర్తింపజేయాల న్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అన్ని రకాలకు జబ్బులకు నాణ్యమైన వైద్యం వ్యవసాయ కూలీ కుటుంబాలకు అందించాల న్నారు. వ్యవసాయ రంగంలో 60 శాతం వ్యవసాయ పనులన్నీ కూలీల మీదనే ఆధారపడి నడుస్తున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరుగ్యారెంటీలను అమలు చేస్తామన్న హామీలు బాగానే ఇంది రమ్మ ఆత్మీయభరోసానం తక్షణమే అమలు చేయా లని డిమాండ్ చేస్తూ తహ సిల్దార్ సిబ్బంది రాజప్పకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ధర్నాకు మద్దతుగా రైతు సంఘం నాయకులు జి.వెంకట్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయ కులు కే.లింగప్ప, టీ ఎల్లప్ప, తిప్పయ్య, అమీన్పూర్ శంకరప్ప, రాజు కూలీలు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో ఉపాధ్యాయులు

### ■ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య : ఎంఈఓ మంజుల దేవి





బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**జడ్చర్ల జూన్ 9, ప్రభాతవార్త:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశా లలలోని ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఎంఈఓ, జడ్చర్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు మంజుల దేవి అన్నారు. సోమవారం జడ్చర్ల మండల కేంద్రంలో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఇంఛార్జ్ ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులు, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం ఉన్నా యని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యనుఉచితంగా పొందాలని ఆమె కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్త కాలు ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని అలాగే విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అంది స్తుందని ఆమె తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల భారం మోయలేక తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఫీజులు లేని ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను తప్పకుండా పంపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విజయకుమార్, శారదా, సువర్ణ, పద్మలీలా, ఉదయ్, మధుగౌడ్, పద్మావతి, అనురాధ, వినీలా, చంద్రకళ, పుష్ప, శ్రీలత, వెంకటయ్య , కవిత, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## బాలలు ఖచ్చితంగా విద్యను పొందేలా చూడాలి

### ■ బాల కార్మికులు ఎక్కడైనా కనిపిస్తే సమాచారం ఇవ్వాలి : డిసిపిఓ కరిష్మా



ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**నారాయణ పేట, జూన్9 ప్రభాతవార్త:** నారాయణ పేట పట్టణ కేంద్రంలోని బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం జూన్ 12 సందర్భంగా ఒక వారం రోజుల స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం జిల్లా బాలల రక్షణ విభాగం వారు నిర్వహించడం జరుగుతుంది. డిసిపిఓ ఇన్చార్జి అధికారి కరిష్మా తెలిపారు. ధీనిలో భాగంగానే సోమవారం బాల కార్మికులకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ నారాయణపేటలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రారంభించి పాత బస్ స్టాండ్ వరకు బాలకార్మికులకి వ్యతిరేకం గా నినాదాలు చేస్తూ ముగించడం జరిగింది. దీనిలో జిల్లా బాలల సంరక్షణ ఇంచార్జి అధికారి కరిష్మా మాట్లాడుతూ14 సంవత్స రాలలో గల బాలలను ఖచ్చితంగా విద్యను పొందేలా చూడాలి అని కౌమార దశలో ఉన్న బాలబాలికలు ప్రమాద కర ప్రదేశాల లో పని చేయ కూడదు అని ,ఒక వేళ అలా ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి అని చెప్పడం జరిగింది. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నర్సింహులు మాట్లాడుతూబాల కార్మికులు ఎక్కడైనా కనిపిస్తే 1098కి సమాచారం ఇవ్వాలలని, 24/7 మేము పిల్లల కోసం పని చేస్తాం అని చెప్పడం జరిగింది.. దీనిలో మహిళాభి వృద్ధి శిశు సంక్షేమ శాఖలో పని చేసే డిడబ్ల్యుఓ సిబ్బంది, హబ్, సఖి, నిషాముక్త భారత్, బాల సదనం, లోకల్ అంగన్వాడి టీచర్లు , జిల్లా బాలల రక్షణ విభాగం, చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలి

### ■ వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్



రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

**వీపనగండ్ల, జూన్9, ప్రభాతవార్త;** రైతులు పకృతి వ్యవసాయంపై ముగ్గు చూపాలని వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడు, రైతు లను కోరారు. సోమవారం నాడు మండలంలోని వల్లభాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్, వల్లభాపూర్ గ్రామ రైతులకు పకృతి వ్యవసాయంపై ఏ విధంగా చేయాలో అందులో పాటించవలసిన పద్ధతుల గురించి యాజమాన్య గురించి రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయంలోభాగంగా చేయవలసిన పనులు గోదారి తంగా వేసి ఎరువులు అగ్ని హస్తము గణ జీవామృతం బ్రహ్మాస్త్రం పంచగవ్య వేప పిండి కాషాయం తయారీ గురించి రైతులకు తెలియ చేశారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం చేయడానికి ఆసక్తి గల 125 మంది రైతులను ఎంపిక చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎంపిక చేసిన 120 మంది రైతు లలో సిఆర్పి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ఇద్దరు రైతులను ఎంపిక చేయడం జరిగింది అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, రైతులు ,జి. మోహన్ రెడ్డి, ప్రతా పరెడ్డి, దామోదర్ రెడ్డి, ఎస్. సాయిరాం, ఆర్. బాల్రెడ్డి, తదితర రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి



వినతి పత్రం సమర్పిస్తున్న బిజెవైఎం నాయకులు

**నారాయణ పేట, జూన్ 9 ప్రభాతవార్త:** వేసవి సెలవులు ముగించుకుని తిరిగి ప్రారంభం అవుతున్న వేళ పాఠశాల కళాశాల విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని బీజేవైఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో డిఈఓ, డిఐఈఓ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయమై బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు జాజాపూర్ మణిశంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు శుభ్రమైన తాగునీటి వ్యవస్థ, పరిసరాలు శుభ్రంగా మరియు తరగతి గదుల్లో, పరిసర ప్రాంతాల్లో శానిటైజేషన్ చేయాలని, ఎక్కడైనా పాఠశాలల్లో మరమ్మత్తులు చేయించాల్సి ఉంటే వాటిని తక్షణమే పూర్తి చేసి వర్షాకాలంలో నీరు కారే పరిస్థితి రాకుండా చూసు కోవాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు కూడా దీనికి సానుకూలంగా స్పందించడం జరిగింది. విద్యార్థులకు కావలసిన సదుపాయాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. విద్యాసంస్థలు ప్రారంభమైన తర్వాత బీజేవైఎం ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశా లలు మరల సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు ఉన్నట్లు దృష్టికి వస్తే దానికి తగ్గట్టు బీజేవైఎం కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మోహన్, మనీ మోడీ, చేతన్, చంద్రశేఖర్, ప్రకాష్, అంజి, చామకూర నవీన్, అర్జున్ మిస్కిన్, అచ్యుత్, బాలకృష్ణ, త్రిశాంక్, రవి, మిస్కిన్ పాల్గొనడం జరిగింది.

## బేడ బుడగ జంగం విద్యార్థినికి ప్రతిభా పురస్కారం



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**దేవరకద్ర, జూన్ 9 ప్రభాతవార్త:** బేడ బుడగ జంగం కులానికి చెందిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల కార్యక్రమం నిర్వ హించారు. హైదరాబాద్ శాంతిచక్ర హాల్లో నిర్వహించిన ప్రతిభా పురస్కారాలు కార్యక్రమంలో ముఖ్య అతిథులు చేతుల మీదగా దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామానికి వాసి సిరిగిరి హేమ కాంత్ పుష్పలీల 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన సందర్భంగా శాలువాతో సన్మానించి, ప్రతిభ పురస్కార అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. సుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు తల్లి దండ్రులతో కలిసి కార్యక్రమానికి హాజరై వారి ప్రతిభ పురస్కారాన్ని మేధావులు, విద్యావంతులు మోటి వేషన్ స్పీకర్స్ చేతుల మీదుగా అందుకుని సంబరపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపల్ ఆచార్య చింతకింది ఖాసిం, మాజీ ఐడీఏఎస్ అధికారి పీఎస్ఎన్ మూర్తి, బేడ బుడగ జంగం జాతిపిత డా. ఎన్ఆర్ వెంకటేశం, బేడ బుడగ జంగం ఆణి ముత్యం డిఎస్పి మదనం గంగాధర్, మోటివేషనల్ స్పీకర్ సిద్ధ ఆర్ వెంకట్, సినీహీరో నవీన్ రాజ్, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్యం, జాతీయ అధ్యక్షులు కోడిగంటి నరసింహ, రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవ్, ఆల్ ఇండియా బిబిజె ఉపాధ్యక్షులు తూర్పాటి పాండు, ముఖ్య అతిథులుగా పాల్గొని అద్భుతమైన సందేశంతో విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.



## మంత్రి జూపల్లిని కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి

**మహబూబ్‌నగర్, జూన్ 9 ప్రభాతవార్త :** కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వాకిటి శ్రీహరి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును డా. బీఆర్. అంబేద్కర్ సచివాయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరికి మంత్రి జూపల్లి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## ఆర్టీసి యాత్రా ప్యాకేజీకి విస్తృత ప్రచారం

**నారాయణపేట టౌన్, జూన్ 9 ప్రభాతవార్త:** వివిధ యాత్రా స్థలాలకు ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజీతో నడిపించే బస్సులను అంద రూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసి మార్కెటింగ్ సభ్యులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమ వారం నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసి యానగుంది మొదలుకొని అరుణాచలం వరకు ప్రత్యేక రాయితో బస్సులు నడపడం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉందని అన్నారు. యాత్ర లకు సామూహికంగా వెళ్లే కుటుంబాలు, విద్యార్థులు, వివిధ సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్టీసి మార్కెట్ సభ్యులు హన్మంతు, ఎల్.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో తిరంగ ర్యాలీ

**అమరచింత, జూన్ 9, ప్రభాతవార్త;** జమ్ము కాశ్మీర్లో పహాల్గంలో యాత్రికులపై మతోన్మాద జరిపిన దాడిలో 26 మంది దేశ పౌరు లను బలి తీసుకున్న ఉగ్రవాదుల దాడికి ప్రతిదాడిగా భారత్ సైని కుల ధైర్య సాహసలతో ఉగ్రవాదులను మట్టి కల్పించిన సంద ర్భంగా సైనికులకు మద్దతుగా సోమవారం అమరచింత పట్టణం లోని జడ్.పి.హెచ్.ఎస్పాఠశాల గ్రౌండ్‌నుండి పురవీధుల్లో జాతీ య జెండాలనుపట్టుకొని జై జవాన్‌జై హింద్ జైభారత్ నినాదంతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్‌మంగ లావణ్య, మేరువా రాజు, మరాఠీ అశోక్ కుమార్, వినోద్ కుమార్, సాయికుమార్, యువకులు పాల్గొన్నారు.

## నేడు దామరగిద్దలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**నారాయణపేట టౌన్, జూన్ 9 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చేతుల మీదుగా నేడు దామరగిద్ద మండల కేంద్రంలోని తహసి ల్దార్ కార్యాలయం వద్ద దామరగిద్ద మండలానికి చెందిన లబ్ధిదా రులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉన్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి తెలిపారు. లబ్ధిదా రులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని కార్యక్ర మాలను విజయవంతం చేయాలన్నారు.

## కౌకుంట్లలో ప్రజావాణి కార్యక్రమం

**దేవరకద్ర, జూన్9 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కార్యాలయంలో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం పేరూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎంపీ హెచ్‌ఈఓ రాజన్న మాట్లా డుతూ అవగాహన దోమల నియంత్రణ పద్ధతులు చర్యలు సమకా లిన వ్యాధులపై ప్రసంగించారు. ప్రజలు ఇండ్లలో దోమతెరలు వాడాలని అన్నారు. వ్యాధులు రాకుండగా తగు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## రేపు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

**నారాయణపేట, జూన్ 9 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో బుధవారం 11 వ తేదీన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిటీ సభ్యులతో కలిసి జూన్ 11న పర్యటించను న్నారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు .పర్యటనలో భాగంగా బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సాయంత్రం 3:00 గంటలకుఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితుల సమస్యల పరిష్కారంతో పాటు భూ సమస్య లు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు తీరుపై చర్చిం చేందుకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావే శానికి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల సంఘాల నాయకులు తప్పనిసరిగా హాజరై తమ సమస్యల పట్ల కమిషన్‌కు వినతి పత్రాలను సమర్పించు కోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కొనసాగుతున్న బడిబాట

**మక్తల్ టౌన్, జూన్9 ప్రభాతవార్త:** నూతన విద్యా సంవత్సరం ప్రారంభాన్ని దృష్టిలో ఉంచుకొని మక్తల్ మండలంలోని అన్ని గ్రామాల్లోనూ జయశంకర్ బడిబాట కార్యక్రమం కొనసాగు తున్నది. ఈ సందర్భంగా సోమవారం మక్తల్ మండలంలోని కర్నిలోమండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడి బాట నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఐదేళ్లు దాటిన చిన్నారులను తమ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ బడుల్లో చదివే చిన్నారులకు ఉచితంగా నాణ్యమైన విద్యతో పాటు లేక ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్నం భోజనం ఉచితంగా లభిస్తాయని ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు డి.వెంకటేష్, రమ్య, ప్రతిభ పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**వనపర్తి క్రైమ్, జూన్ 9 ప్రభాతవార్త :** బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు. సోమ వారం వనపర్తి జిల్లాలోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆశా వర్కర్లు అయినటువంటి పారా లీగల్ వాలంటీర్లతో సమావేశం ఏర్పరిచారు. ఈ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాల్యవివాహాలు బాల కార్మికుల నుండి బాలబాలికలను రక్షించేందుకు ప్రజలలోఅవగాహన కల్పించేందుకు అన్ని రకాలుగా పాటుపడాలి అని సూచించారు. అదేవిధంగా ఈనెల 14న జరగబోయే లోక్ అదాలత్ గురించి ప్రజలలో అవగాహన కల్పించేందుకు వారికి కరపత్రాలను అందించాలని పారాలిగల్ వాలంటీర్స్‌కి సూచించారు.

## పదవి విరమణ పొందిన ఆర్మీ సైనికునికి ఘన సన్మానం

**వెల్దండ, జూన్ 9 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన గంగాపురం భీమయ్య దేశ సైన్యంలో వివిధ హోదాలలో పనిచేసి పదవి విరమణ పొందారు. ఇటీవల పదవి విరమణ పొందిన సందర్భంగా వెల్దండ మండల కేంద్రానికి రావడంతో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో భీమయ్య దంపతులను పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. భీమయ్య యువకులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో శాలివాహన సంఘ అధ్యక్షులు భీమయ్య, సంఘం నాయకులు రాంపురం శ్రీను, శేఖర్, నరసింహస్వామి, భరత్, వెంకటేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

**చౌటకూరు, జూన్ 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు లింగంపల్లి, వెండికోల్, వెంకట కృష్ణాపూర్, తాగుదాంపల్లి తదితర గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ ఎంపిడిఓ శంకర్, గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్రీదేవితో కలిసి భూమిపూజ నిర్వహించి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని తాద్దన్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలో మండల కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్‌గౌడ్, శ్రీమరి, బిసి సెల్ మండల అధ్యక్షుడు గణేష్, లింగంపల్లి మాజీ సర్పంచ్, పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు వెండికోల్ గ్రామ అధ్యక్షుడు పత్తి రాములు, వెంకట కిష్టాపూర్ మాజీ ఉప సర్పంచ్ గణేష్, నాయకులు హేసాన్‌పాశ, ఎండి జమారుద్దీన్, ఆంజనేయులు, కృష్ణకాంత్, శేఖర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మౌలానా, పాషా, భాను, కృష్ణకాంత్, జమాల్‌సాబ్, బాలగోడు, శ్రావణ్ కుమార్, ఫెరోజ్, అక్బర్, మైసన్న, భాస్కర్, ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి సిద్దమ్మ, ఇందిరమ్మ కమిటి సభ్యులు పామెన ఆంజమ్మ, ఎండి రసూల్, అస్మాబేగం, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు పాల్గొన్నారు.

**గాజులపాడ్‌లో...**



గాజులపాడ్‌లో ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపిడిఓ

**కంగ్టి, జూన్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గాజులపాడ్ గ్రామంలో సోమవారం మహమ్మద్ రియానాబేగంకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎంపిడిఓ సత్తయ్య భూమి పూజ నిర్వహించి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.కార్యక్రమంలో మాధవరావుపాటిల్, విఠల్‌మేస్త్రీ, మహమ్మద్ గౌస్, ఔటి రవికుమార్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించండి



ఎంపిడిఓకు వినతి పత్రం అందచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

**చౌటకూరు, జూన్ 9, ప్రభాతవార్త:** దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల జాయింట్ యాక్షన్ కమిటి పిలుపు మేరకు మండల పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపిడిఓకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. పంచాయతీల్లో బడ్జెట్ లేక గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయి ప్రజలు పాట్లు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అర కొరగా వచ్చే జీతాలతో గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కరించుకుంటూ తాము మాత్రం అర్దాకలితో అలమటించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామాల అభివృద్దికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బడిబాటలో ఇంటింటా కరపత్రాల పంపిణీ



సిర్గాపూర్‌లో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**సిర్గాపూర్, జూన్ 9, ప్రభాతవార్త:** మండల కేంద్రర్‌తోపాటు సుల్తానాబాద్, అంతర్గావ్ తదితర గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. సిర్గాపూర్‌లో కరపత్రాలను బడిఈడు చిన్నారులగల ఇళ్లకు వెళ్లి పంపిణి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందుకుంటే కలిగే ప్రయోజనాలపై వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా సిర్గాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో శతశాతం మంది విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తీర్ణులు అవుతూ వస్తున్నారన్నారు. ఆయా గ్రామాల్లో ఉపాధ్యాయులు, గ్రామస్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, సిబ్బంది గురునాథ్, మహేందర్, కొండాపూర్ వెంకట్‌రావు, సిఆర్‌పి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన మాజీ సర్పంచ్

**న్యాల్‌కల్, జూన్ 9, ప్రభాతవార్త:** మండలంలో తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించి తొలిసారి మండల పరిధిలోని మల్గి గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ ప్రభును మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు అందచేసిన ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సిద్దారెడ్డి, మైనార్టీ నాయకులు అఖిల్ మియా, రైతులు పాల్గొన్నారు.



తహసీల్దార్ ప్రభులును సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ మారుతి

# మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి

## గజ్వేల్ ఎసిపి నర్సింలు



రాయపోల్ పోలీసులతో మాట్లాడుతున్న ఏసిపి నర్సింలు

**రాయపోల్, జూన్ 9 ప్రభాతవార్త :** రాయపోల్ పోలీస్‌స్టేషన్‌ను సోమవారం గజ్వేల్ ఏసిపి కె. నర్సింలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని అన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని చెప్పారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. గ్రామాలలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సీజ్‌చేసిన వాహనాలకు సంబంధిత వాహన యాజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు,మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి, అధికారులకు సూచించారు, ప్రతి కేసులో పారదర్శికంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. కేడీలు, డీసీలు, సస్పెక్ట్‌లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణగురించి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించి హెల్మెట్, సిట్ బెల్ట్, డ్రైవింగ్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై వాహనదారులకు అవగహన కల్పించాలని తెలిపారు. ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.ఆనంతరం పోలీస్‌స్టేషన్ చుట్టూ పరిసరా ప్రాంతాలను, వివిధ నేరాలతో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు దంపతులకు సత్కరిస్తున్న పూజారి

## దుర్గమ్మను దర్శించుకున్న నూతన ఎస్పీ

**పాపన్నపేట, జూన్ 9, ప్రభాతవార్త :** ఏడుపాయల వన దుర్గ భవాని మాతను మెదక్ జిల్లా నూతన ఎస్పీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆలయ మర్యాద ప్రకారం ఆయనకు స్వాగతం పలికారూ .అనంతరం వారి కుటుంబ సభ్యుల పేరా ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎస్పి రాక సందర్భంగా సందర్భంగా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రోబోటిక్ ల్యాబ్‌ను ప్రారంభించిన అదనపు ఎస్పీ

**సదాశివపేట, జూన్ 9, ప్రభాతవార్త:** పట్టణంలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సోమవారం అదనపు ఎస్పీ సంజీవరావు ఏఐ, రోబోటిక్ ల్యాబ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి సంజీవరావు మాట్లాడుతూ ఏఐ, రోబోటిక్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పట్టణంలో మొదటి సారి జీనియస్ స్కూల్‌లో ఏఐ, రోబోటిక్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రెటరీ పోల వెంకటేశం, కరస్పాండెంట్ రఘువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ అమరందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రీతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**హుస్నాబాద్ టౌన్, జూన్ 9, ప్రభాతవార్త :** మండలంలోని పోతారం గ్రామానికి చెందిన పోలు హరీష్ ముదిరాజ్ 15 రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయాన్ని ఎన్ఎమ్ఆర్ టీం సభ్యులు నీలం మధు దృష్టికి తీసుకెళ్లగా పేద కుటుంబానికి చెందిన వారి కుటుంబ సభ్యులకు రూ 10వేల ఆర్థిక సహాయాన్ని పంపించగా ఎన్ఎమ్ఆర్ టీం సోషల్ మీడియా ఇంచార్జీ జనవేని శ్రీనివాస్‌ముదరాజ్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను సోమవారం వారి కలిసి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు రమేష్, ప్రదీప్, మహేష్, కేశవేని రమేష్, ఆంజనేయులు, పర్శరాములు, నాగయ్య, వీరమల్లు, శివ తదితరులు పాల్గొన్నారు.

## నక్సలైట్లు, మావోయిస్టులు జనజీవనంలో కలవాలి

### ఎబివిపి జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య

**హుస్నాబాద్ రూరల్, జూన్ 9, ప్రభాతవార్త :** నక్సలైట్లు, మావోయిస్టులు ఆయుదాలు వీడి జనజీవనంలో కలవాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ ఎబివిపి సిద్దిపేట జిల్లా కన్వినర్ సావుల ఆదిత్య డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి జాన్‌విల్సన్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆదిత్య మాట్లాడుతూ దేశంలో 60 ఏండ్లుగా నక్సలైట్లు మావోయిజం పేరుతో రాజ్యాంగవిరుద్దంగా తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని వేలాది మంది ప్రాణాలు తీశారన్నారు. హుస్నాబాద్‌లో సిఆర్‌పిఎఫ్ బలగాలతో విధులు నిర్వహిస్తున్న హుస్నాబాద్ ఎస్ఐ జాన్ విల్సన్, అప్పటి సిఐ యాదగిరిలను క్రూరంగా చంపినప్పుడు అడగని శాంతి చర్చలు ఇప్పుడు, పరదేశినాయుడు, శ్రీపాధరావులాంటి నాయకులను చంపినప్పుడు గుర్తుకు రాని శాంతి చర్చలు ఇప్పుడు వస్తున్నాయా అని ప్రశ్నించారు. ఇకనైనా మావోయిస్టులు, నక్సలైట్లు ఆయుదాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసి దేశ అభివృద్దిలో పాల్గొవాలన్నారు. అనంతరం ఎస్ఐ జాన్ విల్సన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి రాకేష్, ఉపాధ్యక్షులు రాజేష్, రాజు, చరణ్, అంజి తదితరులు ఉన్నారు.



జాన్‌విల్సన్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం



ఉపాధి హామీ కూలీలో మాట్లాడుతున్న ఎస్ఐ రాజు

## మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : ఎస్ఐ

**కొమురవెల్లి, జూన్ 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగపురి మదిర గండికుంట గ్రామంలో సీపీ డా॥ అనురాధ ఆదేశాల మేరకు సోమవారం ఉపాధి హామీ కూలీలకు షీటీం బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ రాజు పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు మహిళల రక్షణ, సైబర్ నేరాలు,డ్రగ్స్, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930కి కాల్ చేయాలన్నారు. బైక్ నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, షీటీం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థికి సన్మానం



విద్యార్థి స్పందనను శాలువాతో సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ రుషి

**కొండపాక, జూన్ 9, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పిట్ల రమేష్ కూతురు పిట్ల స్పందన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 562 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలువడంతో అ గ్రామ మాజీ సర్పంచ్ మిట్టపల్లి రుషి స్పందనను సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించి, మెమొంటో అందించి అభినందించారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్దంగా ఉండాలి

### బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు

**కొండపాక, జూన్ 9, ప్రభాతవార్త :** అపరేషన్ సింధూర్ ఒక చారిత్రత్మాక విజయమని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు గౌరారం కృష్ణ అన్నారు. కుకునూరుపల్లిలో మండల పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్‌రెడ్డి అధ్యక్షతన మండల సంకల్ప సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంపి రఘునందన్‌రావు, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్ అదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో 11 సంవత్సరాల్లో ఎన్నో చారిత్రాక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టె పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపైనె ఉందన్నారు. వికాసిత్ భారత్ లక్ష్యం సహకారం దిశగా అత్మ విశ్వాసంతో ముందుకు సాగుతుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కార్యకర్తలు పార్టీని గెలిపిండానికి సిద్దంగా ఉండాలని అయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సందానంద గౌడ్, బోనాల రాజు, దాసరి స్వామి, రెడ్డమైన నాగరాజు, గట్టు అనిల్, ఎలేశ్వరం నాగరాజు, ఈసాల నవీన్, దొంతి సత్తయ్య, శ్రీనివాస్, సంతోష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మండల సంకల్ప సభ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

# అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న భారత్

## బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్ అన్నారు. మూడోసారి ప్రధాని అయినా నరేంద్రమోడీ 11 సంవత్సరాల పరిపాలన పూర్తిచేసుకున్న సందర్భంగా బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు వద్ద బాణాసంచా కాల్చి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ పరిపాలనలో, దేశ రక్షణలో మోడీ సమర్థవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామగ్రామాన కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా అందుతున్నాయని పల్లెలు పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ స్థాయిలో నాల్గో స్థానంలో నిలిచిందంటే నరేంద్రమోడీ పరిపాలన దక్షతే అన్నారు. 11 ఏళ్ల పరిపాలన పూర్తిచేసుకున్న ప్రధాని మెడీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ పార్టీ అధ్యక్షులు బాసంగారి వెంకట్, సంతోష్, నాయకులు గుండ్ల జనార్దన్, కెమ్మసారం సంతోష్, పిట్ల నరేష్, చెంది సత్యనారాయణ, గందె సంతోష్, వెంకట్రావు, ఎల్లాగౌడ్, కొందూరు మహేష్, దేవేందర్‌ప్రసాద్, మహేందర్‌రావు, ప్రవీణ్, కార్తీక్, శ్రీనివాస్, నరేష్, పవన్‌తేజరెడ్డి పాల్గొన్నారు.



ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు



ముక్తాపూర్‌లో రేషన్ బియ్యం పంపిణీని పరిశీలిస్తున్న శివకృష్ణ

## డీలర్లు సమయ పాలన పాటించాలి : ఇన్‌చార్జి తహసీల్దార్

**నాగల్‌గిద్ద, జూన్ 9, ప్రభాతవార్త:** రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని, రేషన్ వినియోగదారులు ఇబ్బందులు పడకుండా సరుకులను పంపిణి చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ శివకృష్ణ సూచించారు. సోమవారం ముక్తాపూర్‌లో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి వినియోగదారులకు బియ్యం పంపిణ తీరును పరిశీలించారు. మండలానికి 139 నూతన రేషన్‌కార్డులు మంజూరయినట్లు పేర్కొన్నారు. గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొని రైతులు అందచేసిన ధరఖాస్తులను స్వీకరించారు.

## చౌటకూరు మండలంలో రెవెన్యూ సదస్సులు

**చౌటకూరు, జూన్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగంపల్లి, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో రైతులు అందచేసిన ధరఖాస్తులను తహసీల్దార్ సంధ్య స్వీకరించారు. ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని సంధ్య రైతులకు సూచించారు. మోటివేషన్, పేర్లలో మార్పు, సాదా బైనామాలాంటి సమస్యలపై తహసీల్దార్ రైతులకు చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనుదీప్, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

**సూరారంలో...**

**సదాశివపేట, జూన్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూరారం గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు.కార్యక్రమంలో తహసీల్దార్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపలినపృథ్వీరాజ్, సంఘం బాధ్యులు, రైతులు బాలరాజ్, అనంతయ్య, లొంగంగౌడ్, యాదగిరి పరమేశ్వరి,మగ్దం పటేల్, డాక్టర్ రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

## రాజారామ్ తండాలో వైద్య శిబిరం

**కంగ్టి, జూన్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాజారామ్ తండాలో సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. తండాలోని ఇంటింటికి చేరుకుని తాగునీటిని వడపోసి తాగాలని, వేడి ఆహారం తీసుకోవాలని ఇండ్ల వాసులకు సూచించారు. తండాలో ఈ పాటికే డయేరియా కేసులు నమోదు కావడంతో అధికారులు ముందస్తుగా గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సంగమేష్, ఎఎన్ఎం శ్రీలత, ఆశ వర్కర్ సంగీత, మాజీ సర్పంచ్ రాథోడ్‌పల్లవి, మాజీ ఎంపిటిసి సభ్యులు సాలిబాయి తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్‌లో యోగాపై అవగాహన

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 9, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయుష్ శాఖ యోగ శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో సాధారణ యోగా ప్రొటోకాల్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యోగాలోని ప్రాణాయామం, ధ్యానం, సూక్ష్మయోగ వంటి అంశాలపై వివరించడం జరిగింది. యోగ చేయడం వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేసి తద్వారా ప్రజలకు యోగాను మరింత చేరువయ్యే ప్రయత్నం చేయాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న పంచాయితీ కార్యదర్శి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేయడంతో పాటు తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 9, ప్రభాతవార్త:** నేడు(మంగళవారం) రామయంపేట 132/33 సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా ఉదయం 8 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రామాయంపేట విద్యుత్ శాఖ ఏఈ తిరుపతిరెడ్డి తెలిపారు. రామాయంపేట మరియు దామరచెరువు, కోమటిపల్లి, గుల్పర్తి, అక్కన్నపేట, ఝాన్సీలింగాపూర్, లక్ష్మాపూర్, కాట్రియాల, దంతేపల్లి తో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం వుంటుంది అని అన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

## రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ



విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట, జూన్ 9, ప్రభాతవార్త :** పెద్దశంకరంపేటలో పిఏసిఎస్ కార్యాలయం వద్ద రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగా విత్తనాలను సోమవారం వ్యవసాయ అధికారి నాగం కృష్ణ.. పిఏసిఎస్ చైర్మన్ సిద్ద సంజీవరెడ్డి రైతులకు అందజేశారు.. పిఏసిఎస్ కార్యాలయంలో జీలుగు విత్తనాలు అందుబాటులో ఉంటాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. రైతులు వరి వేసే పొలాలలో జీలుగు విత్తనాలను వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు వినీత్, అఖిల్, మమత, పిఏసిఎస్ సీఈఓ రవీందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల అందజేత

**నంగునూర్, జూన్ 9, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని ఎపిఎం మహిపాల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నర్మెట్ట, నంగునూర్ పాఠశాలలకు మహిళా సంఘాలు కుట్టించిన ఏకరూప దుస్తులను పాఠశాలల హెచ్ఎంలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభించేలోపే అన్ని పాఠశాలల్లో ఏకరూప దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలో 90 శాతం పాఠశాలలకు యూనిఫామ్స్ అందజేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా అందుతుందని, ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీసీలు పంగలింగం, సాయిలు, వివోఏలు భాగ్యలక్ష్మి,మౌనిక, సుజాత, జహీర్, వివో లీడర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి.. పర్యావరణాన్ని కాపాడుకోవాలి

### మున్సిపల్ ఇన్‌చార్జ్ మేనేజరు సంపత్

**హుస్నాబాద్ రూరల్, జూన్ 9, ప్రభాతవార్త :** ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంతోపాటు పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మున్సిపల్ ఇంచార్జ్ మేనేజరు సంపత్ అన్నారు. సోమవారం పట్టణంలోని 14వ వార్డులో 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా డ్రైనేజీలను జేసిబిలతో శుభ్రం చేయించారు. అనంతరం చెత్త ఆడిట్ చేయించి మాట్లాడుతూ పట్టణంలో 5.5 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని ఇందులో చెత్త విభజన 42శాతం ఉందన్నారు. మిగతా 58శాతం మంది ప్రజలు ఇండ్ల వద్దనే చెత్తను తడి, పొడిచెత్తలుగా వేరు చేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, బఫిల్ ఫౌండేషన్ సభ్యులు నవీన్, సాయి తో పాటు ఉన్నారు.



మురుగు కాలువలు శుభ్రం చేస్న దృశ్యం